జగనన్న ప్రభుత్వంలో ఇంటివద్దకే పాలన



ఓటర్లకు కరపత్రం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ మాధవరావు



మార్టూరు సంపత్ నగర్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

- విస్తృతంగా వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం

యద్దనపూడి/మార్టూరు: మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించుకుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అన్నారు. గురువారం రాత్రి మార్టూరు మండల కేంద్రంలో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండాగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పనిచేశారన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని ఆయన ఓటర్లకు సూచించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా యడం బాలాజీని, ఎంపీ అభ్యర్థి సురేష్‌ను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

■ జగనన్న ప్రభుత్వంలో ఇంటివద్దకే పాలన సాగిందని.. మళ్లీ సంక్షేమ పథకాలు మన ఇంటి ముందుకే రావాలంటే ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థులను గెలిపించుకోవాలని నియోజక వర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రం యద్దనపూడిలో బీసీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీకి , ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు నల్లపనేని వీరయ్యచౌదరి, బీసీ నాయకులు యద్దనపూడి చిన్నారావు, తన్నీరు పోతురాజు, షేక్ అబ్దుల్, జిల్లు, దమ్ము శ్యాంబాబు, రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

■ మార్టూరు సంపత్ నగర్ కాలనీలో స్థానిక నాయకులు గురువారం రాత్రి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పత్రాల కరపత్రాలను పంచుతూ ఇవే పథకాలను మరో ఐదేళ్లపాటు కొనసాగాలంటే యడం బాలాజీకి, నందిగం సురేష్‌కు సీలింగ్ ఫ్యానుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పఠాన్ కాలేషావలి, చిమ్మిరి బండ శ్రీను, కొమెర సుబ్బయ్య, రామస్వామి, సులేమాన్, సుగుణరావు, గద్దం మస్తాన్ వలి, షేక్ రషీద్, మోషే నాయక్, చిన వెంకటేశ్వర్లు, రఫీ, దానియేలు తదితరులు పాల్గొన్నారు.



యద్దనపూడిలో ప్రచారం చేస్తున్న ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాంబాబు, తదితరులు

ప్రజా సంక్షేమానికే సీఎం జగన్ కృషి



ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న గోరంట్ల సుధారాణి



కొత్తపేటలో దుకాణదారుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కుమార్తె శాంతిప్రియ

- చీరాలను అభివృద్ధి చేసింది కరణం కుటుంబమే
- పాల్గొన్న ఎమ్మెల్యే కరణం కుమార్తెలు గోరంట్ల సుధారాణి, వడ్లపట్ల శాంతిప్రియ

చీరాల: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం.. మరోసారి ప్రజలు ఆశీర్వదించి కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ అభ్యర్థి సోదరీమణులు, ఎమ్మెల్యే కరణం బలరాం కుమార్తెలు గోరంట్ల సుధారాణి, వడ్లపట్ల శాంతిప్రియ ఓటర్లను అభ్యర్థించారు. గురువారం వేటపాలెం మండలంలోని కొత్తపేట గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఇంటిని, ప్రతి ఒక్కరిని, ప్రతీ వ్యాపార దుకాణాలను సందర్శించి గత ఐదేళ్లుగా సీఎం జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన కరణం కుటుంబానికి ప్రతి ఒక్కరూ మద్దతిచ్చి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. నియోజకవర్గంలో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ఎమ్మెల్యే కరణం బలరాం, వెంకటేష్‌లు సుపరిపాలన అందించారన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి కరణం వెంకటేష్‌ను, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, 10వ వార్డు కౌన్సిలర్, క్లస్టర్–2 మహిళా అధ్యక్షురాలు గోలి స్వాతి, కో–ఆప్షన్ సభ్యుడు షేక్ కబీర్, పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మంచి, చెడుల మధ్య జరుగుతున్న ఎన్నికలు



పర్చూరులో ప్రచారం నిర్వహిస్తున్న బాలాజీ సతీమణి యడం హరిత



ద్రోణాదులలో ప్రచారం నిర్వహిస్తున్న బాలాజీ సోదరి లక్ష్మి

- ఈ పోరాటంలో అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీని గెలిపించాలి
- వేర్వేరు ప్రచారంలో యడం బాలాజీ సతీమణి హరిత, సోదరి యడం లక్ష్మి

మార్టూరు/పర్చూరు (చినగంజాం): ఈఎన్నికలు మంచికి, చెడుకు మధ్య జరిగే పోరాటమని.. ప్రజల సంక్షేమం కోరుకునే ప్రభుత్వాన్నే మరోసారి ఎన్నుకునేందుకు పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీకి ఓటు వేసి గెలిపించాలని యడం బాలజీ సోదరి యడం లక్ష్మి పిలుపునిచ్చారు. ద్రోణాదుల గ్రామంలో గురువారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె స్థానికులతో మాట్లాడారు. ద్రోణాదుల గ్రామంలో రెండు సచివాలయాలు ఆర్బీకే సెంటర్, విలేజ్ క్లినిక్‌లు అంగన్‌వాడీ కేంద్రాలు కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించి గ్రామ స్వరాజ్యానికి నాంది పలికిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని ఆమె అన్నారు. యడం బాలాజీ, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌కు సీలింగ్ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంకాయల పాటి భాగ్యారావు, ఎంపీటీసీ పల్లెపోగుల ఏసోబు, మాజీ సర్పంచ్ పెంటేల సత్యన్నారాయణ, చేబ్రోలు వెంకటేశ్వరరావు, పెంటేల శ్రీనివాసరావు, కోటగిరి సురేంద్ర, మార్కండేయులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలాజీ గెలుపు.. అభివృద్ధికి మలుపు..

పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ గెలుపు అభివృద్ధికి మలుపని బాలాజీ సతీమణి యడం హరిత పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి పర్చూరు రెండో వార్డులో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆమె వెంట నడిచారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట ప్రసన్న, తులసి నాగమణి, ఒగ్గిశెట్టి లక్ష్మీ, గాదె సుజాత, ఒట్టెం విజయ, నాయకులు కఠారి అప్పారావు, తులసి శివనాగేశ్వరరావు, ఒగ్గిశెట్టి ప్రసాద్, శ్రీనివాసరావు, గాజుల రమేష్, షేక్ అహ్మద్ బాషా, గాదె సురేష్, లంకాశివ, హేమంత్, షేక్ కాలేషా, గోగుల పూర్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి

అద్దంకి రూరల్: అద్దంకి మండలంలోని మణికేశ్వరం గ్రామంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన 10 కుటుంబాలు ఆపార్టీని వీడి గురువారం రాత్రి అద్దంకి వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం హనిమిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికి హనిమిరెడ్డి పార్టీ కండువాలు వేసి సాదర స్వాగతం పలికారు. పార్టీ గెలుపు కోసం కష్టపడి చేయాలని ఆయన సూచించారు.

వైఎస్సార్ సీపీ నాయకుడికి పరామర్శ..

జే.పంగులూరు: మండల పరిధిలోని కొండమూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు వాసిపల్లి వెంకారెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో వైద్యం తీసుకొని ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న హనిమిరెడ్డి గురువారం కొండమూరు వెళ్లి వెంకారెడ్డిని పరామర్శించాడు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నాడు. వీరి వెంట బాపట్ల జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు జంపాని రవి, నాయకులు సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి, ఆదిరెడ్డి తదితరులు ఉన్నారు.



వెంకారెడ్డిని పరామర్శిస్తున్న హనిమిరెడ్డి

దర్గాలో పూజలు చేసిన కరణం వెంకటేష్

చీరాల టౌన్: మండలం దేవాంగపురి పంచాయతీ జాండ్రపేట గ్రామంలో ఉన్న హజరత్ ఖ్వాజ సయ్యద్ షా దాదా అమీన్‌పీర్ స్వాముల వారి దర్గాలో గురువారం వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ ప్రత్యేక పూజలు చేశారు. అల్లా దయ వల్ల రాష్ట్రంలో ముస్లిం, మైనార్టీలు అభివృద్ధిలో పయనించాలని ఆయన కోరుకున్నారు. ఈకార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షుడు ఆసాది అంకాల రెడ్డి, చల్లా జోగేష్ కుమార్, బట్ట రేణుక చక్రవర్తి, షేక్ రబ్బానీ, బట్ట కోటేశ్వరరావు, వక్కలగడ్డ సీతారామయ్య, చల్లా శ్రీనివాసరావు, షేక్ సందాని, షేక్ యాస్దని, బళ్ల వెంకట రంగమోహనరావు, పన్నెం లాలు మోహన్, పృథ్వీ ధనుంజయ, అయోధ్యనగర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.



దర్గాలో ఆశీర్వాదం అందుకుంటున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

బురదగుంట కుటుంబానికి వెంకటేష్ పరామర్శ..

మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ బురదగుంట ఆశీర్వాదం కుటుంబాన్ని వెంకటేష్ పరామర్శించారు. మున్సిపాలిటీలోని 13 వార్డులో వైఎస్సార్ సీపీ నేత, మాజీ కౌన్సిలర్ ఆశీర్వాదం మొదటి జ్ఞాపకార్థ కూడికను నిర్వహించగా వెంకటేష్ పాల్గొన్నారు. ఆశీర్వాదం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జైసన్‌బాబు, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జి దాసరి రామకృష్ణ, చిలుకోటి శ్రీను, వాసిమళ్ల బ్రదర్స్, తదితర నాయకులు ఉన్నారు.



ఆశీర్వాదం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వెంకటేష్

ముగిసిన నామినేషన్ల పర్వం

పర్చూరు (చినగంజాం): సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ మేరకు పర్చూరు నియోజకవర్గంలో ఈ నెల 18వ తేదీ నుంచి నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయింది. నియోజకవర్గంలో పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు వైఎస్సార్ సీపీ తరపున అభ్యర్థిగా యడం బాలాజీ, టీడీపీ తరపున అభ్యర్థిగా ఏలూరి సాంబశివరావు, కాంగ్రెస్ తరపున నల్లగొర్ల శివశ్రీ లక్ష్మీజ్యోతి పోటీలో ఉన్నారు. మొత్తం 24 మంది అభ్యర్థులు 35 సెట్లు దాఖలు చేశారని ఆర్వో రవీందర్ తెలిపారు.

చీరాల అసెంబ్లీ స్థానానికి 39 నామినేషన్లు..

చీరాల టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో చీరాల ఎమ్మెల్యే స్థానానికి నెల 18 నుంచి 25 వరకు జరిగిన నామినేషన్ల స్వీకరణలో 23 మంది అభ్యర్థులు 39 నామినేషన్లు అందించారని నియోజకవర్గ ఎన్నికల అధికారి జి.సూర్యనారాయణరెడ్డి తెలిపారు. వీటిలో ప్రధానంగా వైఎస్సార్ సీపీ తరపున 5, టీడీపీ తరపున 6, కాంగ్రెస్ తరపున 5 మంది, ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు 23 మంది తమ నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసి నామినేషన్లు స్వీకరణలో వచ్చిన వాటికి శుక్రవారం ఆర్వో కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన ఆర్వో తెలిపారు.

అద్దంకిలో 36 సెట్లు నామినేషన్ల దాఖలు..

అద్దంకి: అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 23 మంది అభ్యర్థులు 36 నామినేషన్లు దాఖలు చేశారని ఆర్వో సునీల్ తెలిపారు. ఇప్పటి వరకు ప్రధాన పార్టీలైన వైఎస్సార్ సీపీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అతని భార్యవేసిన సెట్లతో కలిపి 6 సెట్లు నామినేషన్లు, టీడీపీ నుంచి గొట్టిపాటి రవికుమార్, అతని భార్య వేసిన సెట్లతో కలిపి 6 సెట్ల నామినేషన్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి అడుసుమల్లి కిషోర్ బాబు, అతని భార్య వేసిన సెట్లతో కలిపి 3 సెట్ల నామినేషన్లు, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి 3, సెట్లు, జాతీయ జనసేన పార్టీ నుంచి 1, భారత్ చైతన్య యువజన పార్టీ నుంచి 2 సెట్ల , రాష్ట్రీయ జనక్రాంతి పార్టీ నుంచి 1, జై భీమ్‌రావ్ భారత్‌పార్టీ నుంచి 2 సెట్లు , లిబరేషన్ కాంగ్రెస్ నుంచి 1, భారతీయ సమసమాజ్ పార్టీ నుంచి 1, పిరమిడ్‌పార్టీ నుంచి 1. నవోదయం పార్టీ నుంచి 1, ఇండిపెండెంట్లతో 8 మంది వేసిన, నామినేషన్లతో కలుపుకుని మొత్తం 36 నామినేషన్లు దాఖలైనట్లు ఆర్‌వో తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన నాయకులు



వైఎస్సార్‌సీపీలో చేరిన భీమవరం జనసేన నాయకులు

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. చీరాల పార్టీ క్యాంపు కార్యాలయంలో వారు పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీని కలిశారు. వారికి ఆయన పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో భీమవరం గ్రామానికి చెందిన జనసేన నాయకులు వెన్ను సురేష్, జొక్కం సురేంద్ర, మద్రావుల నరేష్, రామిశెట్టి శ్రీను, ఆముదాలపల్లి శ్రీను, జొక్కం సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

అద్దంకి రూరల్: అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న మహిళ నుంచి 176 మద్యం సీసాలను గురువారం రాత్రి ఎస్ఈబీ ఎస్సై వీ సైమన్ స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై వివరాల మేరకు.. ఎస్ఈబీ, ఎక్సైజ్‌శాఖ సంయుక్తంగా గురువారం రాత్రి అద్దంకి పట్టణంలో దాడులు నిర్వహించారు. స్థానిక భవాని సెంటర్‌లో అక్రమ మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న తన్నీరు అంజమ్మ నుంచి 176 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అంజమ్మను విచారించగా దర్శి రోడ్‌లో మద్యం దుకాణం సూపర్‌వైజర్ వేణుగోపాల్ మద్యం అమ్మినట్లు తెలపటంతో ఇద్దరిపై కేసును మోదు చేసినట్లు తెలిపారు.